ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.05.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉత్తరప్రదేశ్‌లోని జెవార్ విమానాశ్రయం సమీపంలో ఏర్పాటు చేయనున్న సెమీకండక్టర్ యూనిట్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
2. తెలంగాణ సరిహద్దు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఉన్న కర్రెగుట్ట పై గత కొన్ని రోజులుగా జరిగిన మావోయిస్టు వ్యతిరేక చర్యల్లో 16 మంది మహిళలతో సహా 31 మంది మావోయిస్టులు మరణించారు.
3. సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు.
4. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించే సమయంలో వారి పనితీరును సులభతరం చేయడానికి – త్వరలో వారికి ప్రామాణిక గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ - జ్ఞానేష్ కుమార్ తెలిపారు.

----------------------

**Ashwini Vaishnaw**

ఉత్తరప్రదేశ్‌లోని జెవార్ విమానాశ్రయం సమీపంలో ఏర్పాటు చేయనున్న సెమీకండక్టర్ యూనిట్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ..

హెచ్‌సిఎల్ ఫాక్స్ కాన్ జాయింట్ వెంచర్‌తో కలిసి, ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జెవార్‌లోని కొత్త సెమీకండక్టర్ యూనిట్ - 3 వేల 700 కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షిస్తుందని మంత్రి చెప్పారు.

**--------- బైట్ అశ్విని వైష్ణవ్ -------**

ఐదు సెమీకండక్టర్ యూనిట్లు ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్నాయని, ఈ ఆరవ యూనిట్‌తో కీలకమైన సెమీకండక్టర్ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి భారత్ ముందుకు సాగుతుందని అశ్విని వైష్ణవ్ అన్నారు.

**--------- బైట్ అశ్విని వైష్ణవ్ -------**

**NSD**

--------------------

**CHHATTISGARH-MAOISTS**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఉన్న కర్రెగుట్ట పై గత 21 రోజులుగా జరిగిన మావోయిస్టు వ్యతిరేక చర్యలో 16 మంది మహిళలతో సహా 31 మావోయిస్టులు మరణించారు. ఈరోజు బీజాపూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో, కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం CRPF - డైరెక్టర్ జనరల్ - జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్, ఛత్తీస్‌గఢ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ - అరుణ్ దేవ్ గౌతమ్, బీజాపూర్ పోలీస్ సూపరింటెండెంట్ - జితేంద్ర కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 21 నుండి ఈ నెల 11 వరకు నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 21 ఎన్‌కౌంటర్లు జరిగాయని తెలిపారు. ఈ కాలంలో భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామాగ్రి

స్వాధీనం చేసుకున్నామని, దీనితో పాటు, 214 బంకర్‌లు, మావోయిస్టుల రహస్య స్థావరాలు ధ్వంసం చేశామని, సుమారు 12 వేల కిలోల రేషన్ కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో మరణించిన మావోయిస్టులలో 28 మందిని గుర్తించామని, వారిపై కోటి 72 లక్షల రూపాయల రివార్డు ఉందని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చడానికి, కేంద్ర భద్రతా దళాలు, రాష్ట్ర పోలీసుల సహకారంతో నిరంతరం మావోయిస్టు ఏరివేత చర్యలు నిర్వహిస్తున్నట్లు సిఆర్‌పిఎఫ్ డిజి జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ చెప్పారు.

**---------- బైట్ CRPF - డైరెక్టర్ జనరల్ ----------**

**NSD**

--------------------

**PREZ.FORCES CHIEF**

రక్షణ సిబ్బంది అధిపతి జనరల్ అనిల్ చౌహాన్, సైనిక సిబ్బంది ప్రధాన అధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది, వైమానిక దళ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎపి సింగ్, నౌకా దళ అధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుని ఆపరేషన్ సిందూర్ గురించి తెలియజేశారు. తీవ్రవాదంపై భారతదేశం ప్రతిస్పందన గొప్ప విజయాన్ని చేకూర్చిందని ఇందులో సైనికులు సాహసోపేత పాత్రను పోషించారని, వారు - శౌర్యం, అంకితభావాన్ని ప్రదర్శించారని రాష్ట్రపతి ఒక సామాజిక పోస్ట్ లో ప్రశంసించారు.

**NSD**

--------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------

## CJI GAVAI OATH

సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఉదయం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జస్టిస్ గవాయ్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. నిన్న పదవీ విరమణ చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో జస్టిస్ బి ఆర్ గవాయ్ నియమితులయ్యారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, పలువురు కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**---------- బైట్ జస్టిస్ గవాయ్ --------**

**NSD**

--------------------

## CPI(M)

పహల్‌గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తో సహా తదనంతర పరిణామాల గురించి ప్రజలకు వివరించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని భారత కమ్యూనిస్ట్ పార్టీ డిమాండ్ చేసింది. ఈరోజు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ మాట్లాడుతూ.. అనేక ప్రశ్నలకు చట్ట సభలో సమాధానం రావాల్సి ఉందన్నారు.

**DESK**

---------------------------

**BSF JAWAN RETURNED**

పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ వద్ద అనుకోకుండా పాకిస్తాన్ సరిహద్దు దాటి వెళ్లిన సరిహద్దు భద్రతా దళం BSF సైనికుడు పూర్ణం కుమార్ షాను పాకిస్తాన్ సైన్యం ఈరోజు మన దేశానికి తిరిగి అప్పగించింది. ఏప్రిల్ 23వ తేదీన పొరపాటున బి ఎస్ ఎఫ్ జవాన్ అంతర్జాతీయ సరిహద్దు దాటి పాకిస్తాన్లో ప్రవేశించడంతో పాకిస్తాన్ రేంజర్స్ దళం అతన్ని నిర్బంధించింది. ఈ ఉదయం అమృత్ సర్ లోని అటారి జాయింట్ చెక్ పోస్ట్ వద్ద అతడిని మన దేశానికి అప్పగించినట్లు జలంధర్ ఆకాశవాణి ప్రతినిధి తెలియచేశారు. ఈ అప్పగింత శాంతియుతంగా నిబంధనల ప్రకారం జరిగిందని అధికారులు తెలిపారు. సరిహద్దు కంచ వద్ద పనిచేస్తున్న రైతులకు రక్షణగా ఉన్న బృందంలో BSF జవాను ఒకరు కాగా, పొరపాటున వాస్తావాధీన రేఖ దాటి అవతలికి వెళ్లారు.

**NSD**

--------------------

**PAK- BALOCHISTAN KILLINGS**

పాకిస్తాన్ బలూచిస్తాన్‌లోని నుష్కి జిల్లాలో పంజాబ్ ప్రావిన్స్ లోని వివిధ ప్రాంతాలకు చెందిన నలుగురు కార్మికుల మృతదేహాలు ఈరోజు లభించాయి. బాధితులపై దుండగులు కాల్పులు జరపడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారని అధికారులు తెలిపారు. తాజా సంఘటన - బలూచిస్తాన్‌లో భద్రతా పరిస్థితి దిగజారడంపై తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోంది.

**NSD**

--------------------

**CEC - BLO OFFICER**

బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించే సమయంలో వారి పనితీరును సులభతరం చేయడానికి – త్వరలో వారికి ప్రామాణిక గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ - జ్ఞానేష్ కుమార్ తెలిపారు. హర్యానా, ఢిల్లీ, బీహార్ నుండి బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు ఓటర్ల నమోదు అధికారులకు ఈరోజు న్యూఢిల్లీలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఈ విషయం చెప్పారు. మొత్తం 371 మంది ఎన్నికల అధికారులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

**NSD**

--------------------

**IMD-WEATHER**

రానున్న 3 రోజుల్లో అస్సాం, మేఘాలయలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలోని కొన్ని ప్రదేశాలలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర మరాఠావాడలలో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ శాస్త్రవేత్త అఖిల్ శ్రీవాస్తవ చెప్పారు.

**NSD**

--------------------

ఎండ్

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------

**CHHATTISGARH-MAOISTS**

Thirty-one Maoists, including 16 female Maoists, have been killed in an anti-Maoist operation that lasted for about twenty-one days on Karregutta hill, situated on the Telangana border in the Bijapur district of Chhattisgarh. In a press conference held in Bijapur today, Central Reserve Police Force (CRPF) Director General Gyanendra Pratap Singh, Chhattisgarh Director General of Police Arun Dev Gautam and Bijapur Superintendent of Police Jitendra Kumar Yadav said that a total of twenty-one encounters took place during this operation, which was conducted from April 21 to the 11th of this month. During this period, a total of thirty-five weapons, including self-loading rifles (SLRs), semi-automatic weapons, and four hundred and fifty IEDs, were recovered. Apart from this, two hundred and fourteen bunkers and Maoist hideouts were destroyed, and about twelve thousand kilograms of ration was also recovered. Of the Maoists killed in this operation, twenty-eight have been identified. A reward of one crore seventy-two lakh rupees had been declared on them. CRPF DG Gyanendra Pratap Singh said that in order to fulfill the government's resolve to make the country Naxal-free by March 2026, the central security forces, in collaboration with the state police, are continuously conducting anti-Maoist operations.

**CEC - BLO OFFICER**

Chief Election Commissioner Gyanesh Kumar has said that the Booth Level Officers will soon be issued standard Identity cards to facilitate their functioning during door-todoor verifications. Mr Kumar said this after launching a two-day capacity-building training programme for Booth Level Officers, Supervisors and Electoral Registration Officers from Haryana, Delhi and Bihar in the New Delhi today. He added that these participants

will further train other Booth Level Officers in their respective States and UTs. A total of 371 grassroots election officials  are taking part in the training programme. The training is designed to enhance participants' practical understanding especially in the areas of voter registration, form handling, and field-level implementation of electoral procedures.

**GAURAV EP-II**
**14.05.2025**

**PAK- BALOCHISTAN KILLINGS**

In Pakistan, bodies of at least four labourers, hailing from different parts of Punjab province, were found in Balochistan's Nushki district today. Officials said that gunmen opened fire on the victims, killing them on the spot. Police authorities have initiated an investigation into the murder. The latest incident has raised serious concerns over the worsening security situation in Balochistan, with authorities struggling to ensure the security of people from the Punjab province, who come to Balochistan for work.

**SWATI/IANS/1731 HRS**

**SB DP-I 14.05.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall at isolated places over Arunachal Pradesh, Nagaland, Manipur, Mizoram and Tripura, along with very heavy rainfall over Assam and Meghalaya during the next 3 days. Talking exclusively to Akashvani News, Scientist at IMD Akhil Srivastava said that isolated light to moderate rainfall with thunderstorm, lightning and gusty winds are expected over Konkan, Goa, Madhya Maharashtra, and Marathawada during the next 3 days.

**BYTE - AKHIL SRIVASTAVA (GNR MAIL)**

**SAKLEN/1346 HRS**

**GAURAV EP-I**
**14.05.2025**

**CABINET BRIEFING**

The government has approved a semiconductor unit to be set up near Jewar airport in Uttar Pradesh. Briefing media in New Delhi today,

Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the unit is to be set up under the India Semiconductor Mission with the joint venture of HCL and Foxconn. He said, the plant is designed for 20 thousand wafers per month. He added that the new semiconductor unit in Jewar will attract investment of three thousand 700 crore rupees.

**[S/B-VAISHNAV - TWENTY THOUSAND WAFERS - 20 SECS]**

Mr. Vaishnaw said, five semiconductor units are already in advanced stages of construction and with this sixth unit, India moves forward in its journey to develop the strategically vital semiconductor industry.

**[S/B-VAISHNAV-UNIVERSITY -32 SECS]**

**<><><>**

Chief of Defence Staff, General Anil Chauhan, along with Army Chief General Upendra Dwivedi, Chief of the Air Staff, Air Chief Marshal A P Singh, and Navy Chief, Admiral Dinesh K Tripathi, today called on President Droupadi Murmu to brief her on Operation Sindoor. In a social media post, the President praised the valour and dedication of the Armed Forces, acknowledging their role in making India's response to terrorism a remarkable success.

**<><><>**

Justice Bhushan Ramkrishna Gavai today took oath as the 52nd Chief Justice of India. President Droupadi Murmu administered the oath of office to Justice Gavai at a special ceremony at Rashtrapati Bhavan this morning. Justice B R Gavai succeeded Justice Sanjiv Khanna, who demitted office yesterday.